

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 05 నవంబర్ 2025 - పేజీలు 8


# కొండను తవ్వి ఎలుక పట్టిన సివిల్ సప్లై అధికారులు

- పలు శాఖలు సమన్వయంతో చేసిన దాడుల్లో ఒక్క కేసు నమోదా...!?
- కేసులు నమోదు సరే.. శిక్షలు పడేలా ఆధారాలుఎందుకు చూపించట్లేదు
- కనికట్టు విద్యను గుర్తుకు తెస్తున్న జిల్లా సరఫరాల శాఖ పనితీరు..!
- ఆదివారం అర్ధ రాత్రి జరిగిన యాక్సిడెంట్‌లోదొరికిన బియ్యంపై విచారణేది...?




గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:

గుంటూరు జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారుల తీరు, తెన్నులు చూస్తుంటే ఔరా..! అని అనక మానరు. పాత రోజులలో చూపరులకు ఆనందాన్ని కలిగించేందుకు కనికట్టు విద్యతో ఉన్నది లేనట్టు..లేనిది ఉన్నట్టు చూపి పొట్టకూటి కోసమే కోటి విద్యలు అన్న చందాన కొంతమంది కళాకారులు కళాజాతలు నిర్వహిస్తూ జీవించేవారు. మారుతున్న కాలంతో కంప్యూటరీకరణ పెరిగి ఏఐ లు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో కనికట్టు విద్యలకు కాలం చెల్లింది. ఏది నిజమో.. ఏది అబద్ధమో.. తెలుసుకోవడం పెద్ద కష్టమేమి కాదు. ఈ పరిస్థితులను ఆదమరిచిన సివిల్ సప్లై శాఖ అధికారులు జిల్లా ప్రజలకు పాత లెక్కలు చెబుతూ కొత్తగా అవలంభిస్తున్న పద్ధతులను మరుగున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిస్థితులపై నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం..

## కనికట్టు విద్యకు కాలం చెల్లింది..

రేషన్ బియ్యం అక్రమ రవాణా పై ఉమ్మడి తనిఖీలు నిర్వహించి భారీ ఎత్తున కేసు నమోదు చేసినట్లుగా జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారిని పి.కోమలి పద్మ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడానికి విఫలయత్నం చేస్తున్నారు. 2024లో సదరు అధికారి కొత్తగా వచ్చిన సందర్భంలో పెట్టిన కేసులు, చేసిన హడావుడిని గుర్తు ఉంచుకుని నేటి దనపత్రిక సూర్యలో ప్రచురితమైన మంత్రివర్యా.. అక్రమ రవాణాపై కేసును నమోదు చేయవద్దు అన్నారా...! అనే వార్తను దృష్టిలో ఉంచుకొని అసంధర్భంగా వేరొక దినపత్రికలో వచ్చిన వార్తను ఉదాహరిస్తూ రేషన్ బియ్యంపై వివిధ శాఖల సమన్వయంతో ఉమ్మడి తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ పేరాలకు పేరాలు పాత కేసుల లెక్కలను తిరగతోడారు. సదరు అధికారిణి పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లు వెత్తుతున్న ఈ సమయంలో ఇటువంటి అసంధర్భమైన ప్రకటనలతో నిజాయితీని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు జిల్లా అధికారిణి విడుదల చేసిన ప్రకటనలో కనికట్టు విద్యను మరిపించేలా నగరంలో సుమారు 200 షాపులుండగా తనిఖీలు నిర్వహించినట్లుగా చూపి ఒక్క షాపుపై

2 లో

### పాపను దత్తత తీసుకున్న
## అమెరికా వాసులు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సంబంధించిన ప్రత్యేక ద త్తత సంస్థ నందు సంరక్షించ బడుచున్న ఒక సంవత్సరం వయసు వున్న అమర ప్రగతి అను పాపను అమెరికా సందలి ఇలినోయిస్ కు చెందిన. బ్రాడెన్ రీజ్ వెబ్ అనువారు దత్తతకు చెందిన కేరింగ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొనియున్నారు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ ద్వారా దత్తత తీసుకొనుటకు అనుమతి పొంది ఉన్నారు .సదరు దత్తత తల్లిదండ్రులతో ఆన్లైన్ ద్వారా పాపను గూర్చి పల్నాడు జిల్లా కలెక్టర్,

మిగతా 2 లో..

### జెడ్ ఎఫ్ గ్రూప్‌లో కళ్ళం
## విద్యార్థులకు ఉద్యోగాలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** కళ్ళ%శీ% ఇంజనీరింగ్ కళాశాలలో 2026 విద్యా సంవత్సరంలో బి. టెక్ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసు కోబోతున్న ఎలక్ట్రికల్ , మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యోగాలు పొందారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు పొందిన 37 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగాలు

మిగతా 2 లో..

### పేదల ఆరోగ్యానికి
## రక్ష సీఎంఆర్ఎఫ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో నిరుపేదల ఆరోగ్యానికి రక్షగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో మంగళవారం రూ.2.73 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారురాలి అందించారు. నియోజకవర్గంలోని ఏటుకూరు రోడ్డుకు చెందిన కన్నెగంటి ఉషారాణి అనారోగ్యానికి గురికావడంతో ప్రభుత్వ అస్పత్రిలో చికిత్స

మిగతా 2 లో..

### ప్రభుత్వ కార్యక్రమాలను
## ప్రజల్లోకి తీసుకెళ్లండి

2 లో..

నూతన కమిటీ అధ్యక్షునిగా బాబురావు ఎంపిక

టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ నూతన కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే నసీర్



## నిర్మాణ పనులను ప్రారంభించాలి

**కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరంలోని పూడిక తీసిన ప్రాంతాల్లో వెంటనే డ్రైన్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ బాలాజీ నగర్, కృష్ణబాబు నగర్, లక్ష్మీపురం ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను, రోడ్ల ఆక్రమణలను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలిచిపోకుండా పూడికతీసిన



మిగతా 2 లో..

# కొండను తవ్వి ఎలుకను పట్టిన సివిల్ సప్లై అధికారులు..!



గతంలో సివిల్ సప్లై శాఖ, విజిలెన్స్ అధికారుల తనిఖీల ఛాయాచిత్రాలు...

మొదటి పేజీ తరువాయి

మాత్రమే కేసు నమోదు చేయడం గమనార్హం. అది కూడా సదరు షాపులో వ్యత్యాసం ఉందని మాత్రమే చెప్పారు. ఎంత మేరకు వ్యత్యాసం ఉంది.. పంపిణీ చేస్తున్న సరుకులు ఏ వస్తువు ఎంత మోతాదు తగ్గింది అనే లెక్కలను కనికట్టు మాదిరిగా మాయం చేశారు. లేదా దాచి పెట్టారు. ఇటువంటి కనికట్టు లెక్కలు చూపెడితే జిల్లా ప్రజలు, జిల్లా జాయింట్ కలెక్టర్, కలెక్టర్ సైతం నమ్మకపోవచ్చేమో..!

### పౌరసరఫరాల శాఖ, అనుబంధ శాఖలతో ముమ్మర తనిఖీల్లో ఒక్క కేసు నమోదా..!?

జిల్లా పౌరసరఫరాల శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, ఇతర అనుబంధ శాఖలతో నిరంతరము సమన్వయం చేసుకుంటూ ఉమ్మడి తనిఖీలు చేపట్టడమే కాకుండా ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా రేషన్ బియ్యం అక్షమ రవాణా చేస్తున్నవారిపై 6 (ఏ) కేసులు, క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని సదరు శాఖ అధికారులు బాహాటంగానే బాకాలూదుతున్నారు. మంచిదే. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పేద ప్రజలకు అందాల్సిన నిత్యవసర సరుకులు పంపండి ఎటువంటి జపం లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా కలెక్టర్ సైతం పదేపదే చెప్తున్నది కూడా అదే. అలాగే డిప్యూటీ సీఎం సీఎం తో సహా అదే మాట నొక్కి వక్కాణించి చెబుతున్నారు. కానీ నవంబర్ నెలలో రేషను షాపు లలో జరిపిన ఆకస్మిక తనిఖీలలో భాగంగా సోమవారం గుంటూరు నగరంలో రేషను షాపు - 0781132 లో సరుకుల వ్యత్యాసము గమనించి సదరు డీలరు పై 6(ఏ) కేసు నమోదు చేశామని చెప్పి మళ్లీ 2024 జనవరి లెక్కలు చెప్పడం చూస్తుంటేనే హాస్యాస్పదంగా అనిపిస్తుంది. 2024 కేసుల లెక్కలు చెప్పవచ్చు. కానీ 2025 కేసుల లెక్కల వివరాలను గోప్యంగా ఎందుకు ఉంచారో అర్థం కాని పరిస్థితి గుంటూరు జిల్లాలో నెలకొంది.





### క్రిమినల్ కేసులు సరే.. చర్యలేవి..?

2024 జనవరి నుండి రేషన్ బియ్యాన్ని కార్డుదారుల నుండి కొనుగోలుచేసి అక్రమ రవాణా చేస్తున్న 63 రేషన్ షాపుల మీద కూడా 6 (ఏ) కేసులు, 14 క్రిమినల్ కేసులను బుక్ చేసి వారిపై చర్యలకు సిఫారసు చేసామన్నారు. అక్రమంగా రవాణా జరుగుతున్న 10,089 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని 169 (6ఏ), 151 క్రిమినల్ కేసులు నమోదు చేశామన్నారు. కేసు నమోదు చేసిన అధికారులు విచారణకు అవసరమైన అన్ని రకాల ఆధారాలను సమర్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. నమోదైన 100% కేసులలో 90% కేసులు సరైన ఆధారాలు లేక న్యాయస్థానాల ముందు వీగిపోతున్నాయి. కేసు నమోదు చేశామని గొప్పలు పోతున్న అధికారులు శిక్షలు వేయించడంలో ఎందుకు విఫలం అవుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది ప్రజాభిప్రాయం.

### 11 రైసు మిల్స్ పై (6ఏ), 9 క్రిమినల్ కేసులా...

గుంటూరు జిల్లా వ్యాప్తంగా అక్రమంగా రవాణా జరుగుతున్న 11 రైసు మిల్స్ పై (6ఏ) కేసులు, 9 క్రిమినల్ కేసులు నమోదు చేసి 3,401 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా అధికారులు చెబుతున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాని అరికట్టడంలో పౌరసరఫరాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ రాత్రి సమయంలో కూడా ఎక్కడెక్కడ రేషన్ బియ్యం తరలింపుకు ఆస్కారం ఉందో తెలుసుకుని పూర్తి నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. సమాచారం అందిన వెంటనే, క్షేత్రస్థాయిలో పౌరసరఫరాల శాఖకు చెందిన ఉప తహసీల్దార్లు అక్కడికి చేరుకొని అక్రమ రవాణాను అడ్డుకుని ఆ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ (పి.డి.ఎస్)కు చెందినవా, కావా అని నిర్ధారణ చేసుకుని 6 (ఏ) కేసులు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొంటున్నారు. అదే సమయంలో సమాచారం ఇచ్చిన వారి గురించి దేశం మాఫియా డాన్లకు వివరించి అడ్డు వచ్చిన వారిని తప్పించే కార్యక్రమానికి కూడా జిల్లా సప్లై అధికారులు నడుం చుట్టారు. సమాచారం ఇచ్చిన వారిపై దాడులు జరిగేందుకు సహకరిస్తున్నారు. పైన పేర్కొన్న కేసులలో ఉన్న మిల్లులు నడిపిస్తున్న యాజమాన్యాలలో కొందరు ఇప్పటికీ రేషన్ అక్రమ రవాణా,కొనుగోళ్లు, ఆంధ్రప్రదేశ్లోని పోర్టుల ద్వారా ఎక్స్పోర్ట్స్ చేస్తుండడం గమనార్హం.

### శ్రీరామ్ నగర్లో పట్టుబడిన బియ్యం ఏమయ్యాయి...

ఐదు మాసాల క్రితం గుంటూరులోని శ్రీరామ్ నగర్ లో 150 బస్తాలు అక్రమ రవాణా చేస్తుండగా జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు. ఆ రేషన్ బియ్యం ఒకరికి అప్పగించి కస్టడీయన్ గా పేర్కొన్నారు. అలాగే ఆ బియ్యం ఓ మిల్లర్ కు ఆక్షన్ లో అప్పగించినట్లుగా వినికిడి. కానీ స్టాక్ ఉంచిన బియ్యం మాయమైనట్లుగా విశ్వసనీయ సమాచారం. సదరు మిల్లర్ నాకు రావాల్సిన బియ్యం వెంటనే ఇప్పించమని జిల్లా సరఫరాల శాఖ అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని సివిల్ సప్లై శాఖ కార్యాలయ సిబ్బంది చెప్పుకుంటున్న సందర్భం నేటి దిన పత్రిక సూర్య కంటపడింది.

### రేషన్ బియ్యం ఆటో బోల్తా ఘటనలో బియ్యం లెక్కలు తేల్చారా...

రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటో బోల్తా కొట్టిన ఘటన మండలంలోని నాదెండ్ల గ్రామ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఫిరంగిపురం నుంచి ట్రాలీ ఆటోలో సుమారు 35 బస్తాల బియ్యాన్ని చిలకలూరిపేటకు తరలిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.. నాదెండ్ల ఎస్ఐ పుల్లారావు ఘటనా స్థలానికి చేరుకొని ఆటోతో పాటు బియ్యాన్ని స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసుకున్నారు. నాదెండ్ల ఎస్ఐ పుల్లారావు ఫిరంగిపురం నుండి బియ్యం తరలివచ్చాయని స్పష్టం చేసి కేసు నమోదు చేసినప్పటికీ ఆ బియ్యం ఎక్కడినుంచి వచ్చాయి ఎలా వచ్చాయి అనే విషయంలో అధికారులు కనీసమైన విచారం జరపకపోవడం శోచనీయం.

# జెడ్ ఎఫ్ గ్రూప్‌లో కళ్ళం విద్యార్థులకు ఉద్యోగాలు



మొదటి పేజీ తరువాయి

సాధించారని మరియు వార్షిక వేతనం 2 లక్షల 60 వేల రూపాయలు పొందుతారని కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధి నమశివాయ తెలిపారు. మొత్తం ఉద్యోగాలు పొందిన 37 మంది ఇంజనీరింగ్ విద్యార్థుల లో 24 మంది ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగం నుంచి, 10 మంది ఎలక్ట్రికల్ విభాగంలో, మరొక 3 మంది మెకానికల్ విద్యార్థులు ఉద్యోగాలను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా!! బి ఎస్ బి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధి కల్పనాదికారి డా!! పి ఎల్ మాధవరావు, ఇంజనీరింగ్ విభగాధిపతులు డాక్టర్ సతీష్, డాక్టర్ కె హరికృష్ణ మరియు ప్రొఫెసర్ రాజు ఉద్యోగాలను పొందిన విద్యార్థులును అభినందించారు.

# పాపను దత్తత తీసుకున్న అమెరికా వాసులు

మొదటి పేజీ తరువాయి



జిల్లా మెజిస్ట్రేట్ కృతిక శుక్లా వారితో మాట్లాడి దీనిలో భాగంగా పాపను గూర్చి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతురాలైన పాపను దత్తత తీసుకొనుటలో వారి యొక్క అభిప్రాయాన్ని సంసిద్ధత గూర్చి అడిగి తెలుసుకుని ఉన్నారు. దత్తత తల్లిదండ్రులకు పుట్టిన బిడ్డలతో సమానంగా ఈ పాప పట్ల శ్రద్ధను చూపించాలని తెలియచేశారు. దత్తత తల్లిదండ్రులు కూడా బిడ్డ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వారి పిల్లలతో సమానంగా చూస్తామని హామీ ఇచ్చారు పాపకు సంబంధించిన ట్రీట్మెంట్ కూడా చేపిస్తానని చెప్పారు. ఇది పల్నాడు జిల్లా ఏర్పాటు అయిన తర్వాత మొదటి ఇంటర్ కంట్రీ అడాప్షన్ విదేశీ దత్తత అలాగే అమర ప్రగతికి కుడి కన్నుకు వైద్యం కూడా చేపిస్తామని హామీ ఇచ్చి తల్లిదండ్రులు తెలిపియున్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు ఈస్ట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు టిడిపి తెలుగు యువత రాష్ట్ర నాయకులు అబ్బూరి మల్లి బాబుతో కలిసి ఎమ్మెల్యే నియామక పత్రాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. మొదట నుంచి తెలుగుదేశం పార్టీని తమ భుజస్కందాలపై నిలిపి నడిపించింది వెనకబడిన వర్గాలేనని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. గుంటూరు నగరంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని, తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మారుస్తున్నామని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటేనే నమ్మకం అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా తాము పని చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం కల్పించాల్సిన బాధ్యత నాయకులదేనని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నూతన కమిటీ ప్రెసిడెంట్ గా పీ బాబురావు, వైస్ ప్రెసిడెంట్లుగా ఏ శంకరరావు, పి చెన్నయ్య జనరల్ సెక్రటరీగా సిహెచ్ శివరామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం దేవా, ఏ సంపత్, ఎన్ సుందర్ బాబు, ఎన్ సుబ్బయ్య, బి దేవదాసు, సెక్రటరీలుగా జి నాగరాజు, సిహెచ్ జకరయ్య, ఆర్ సుధాకర్ బాబు, ఎల్ నరేంద్ర, ఐ సాంసన్, అఫీషియల్ స్పోక్ పర్సన్లుగా బి నాగమల్లేశ్వరి, కే మరియకుమారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కె ప్రేమ్ కుమార్ నియామక పత్రాలు అందుకున్నారు.

# నిర్మాణ పనులను ప్రారంభించాలి

మొదటి పేజీ తరువాయి

మేజర్ డ్రైన్ల ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని డ్రైన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. లక్ష్మీపురం మెయిన్ రోడ్లో డ్రైన్ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులు పరిశీలించి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎమినిటి కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు సమయానికి పూర్తి అయ్యేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పర్యటనలో డిఈఈ రమేష్, ఎస్ఎస్ ఐజాక్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి రక్ష సీఎంఆర్ఎఫ్

మొదటి పేజీ తరువాయి



పొందారు. వైద్యానికి అప్పుల పాలవడంతో తమను ఆదుకోవాలని స్థానిక శాసనసభ్యులు నసీర్ ని కలిశారు. వెంటనే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించడంతో రూ.2.73 లక్షల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా ఉషారాణి అందుకున్నారు. రాష్ట్రంలో సుభిక్షమైన పాలన కొనసాగుతుందని, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. అనంతరం ఉషారాణి మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

# గురజాల డివిజినల్ స్థాయి క్రీడల పోటీలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 14సం "17సం " లోపు బాల బాలికల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి, గురజాల, రెంటచింతల, దుర్గి, వెల్దుర్తి, బొల్లాపల్లి, నాగార్జునసాగర్,మాచర్ల పాఠశాలల నుంచి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను రాష్ట్ర వాలీబాల్ క్రీడాకారుడు పిల్లి చెన్నారావు ప్రారంభించారు. గురజాల డివిజన్లోని వివిధ మండలాలకు చెందిన14 లోపు 17 సంవత్సరాలలోపు 250 మంది క్రీడాకారులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నట్లు పీడి డానియల్ తెలిపారు. ముఖ్యఅతిథి చెన్నారావు మాట్లాడుతూ క్రీడలు వలన విద్యార్థుల చారీరక మానసిక అభివృద్ధికి దోహదపడతాయన్నారు. క్రీడలలో రాణించి పాఠశాలకు నియోజకవర్గంకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మన్నె%శీ% పుల్లారెడ్డి హైస్కూల్ 13 పతకాలు సాధించింది. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈరోజు మన్నెం పులారెడ్డి హైస్కూల్ పిడుగురాళ్ల నందు నిర్వహించినటువంటి గురజాల డివిజన్ అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో పది మండలాల విద్యార్థిని, విద్యార్థులు అండర్ 14 అండర్ 17 విభాగాలలో సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీలకు వివిధ మండలాల నుంచి 250 మంది క్రీడాకారులు రావడం జరిగింది. ఈ పోటీల్లో మా విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచినారు అండర్ 17 లాంగ్ జంప్ బాయ్స్ లో ఏ నాగ అజయ్ ఫస్ట్ ప్లేస్ అండర్ 17 డిస్కస్లో గోపీచంద్ సెకండ్ ప్లేస్ అండర్ 17 టేబుల్ ఏ నాగ అజయ్ ఫస్ట్ ప్లేస్ అండర్ 17 గర్ల్స్ 100 మీటర్లు ఎస్ డి సుహానా ఫస్ట్ ప్లేస్ ట్రిపుల్ జం జంప సుహానా ఫస్ట్ ప్లేస్ 200 మీటర్స్ లో ఎస్ డి సుహానా ఫస్ట్ ప్లేస్ అఖిలప్రియ సెకండ్ ప్లేస్ లో అండర్ 14 డిస్కస్ ధనిత ఫస్ట్ ప్లేస్ ధనిత సెకండ్ ప్లేస్ 200 మీటర్స్ విభాగంలో వైష్ణవి ఫస్ట్ ప్లేస్ డిస్కస్ త్రో అండర్ 17 లో హారిక సెకండ్ ప్లేస్ ఈ విధంగా మన్యం పుల్లారెడ్డి హైస్కూల్ విద్యార్థులు 13 మెడల్ సాధించడం జరిగింది. మా ప్రధాన ఉపాధ్యాయులు అయినటువంటి మల్లికార్జున రావు, వ్యాయామ ఉపాధ్యాయులు కె డానియల్, మోహన్ కుమార్, సౌజన్య, ఇమాన్ రాజు, గోపి, పవిత్ర, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పిల్లలను అభినందించడం జరిగింది.

# 7న పెట్టుబడి దారీ విధానం భవిష్యత్ అనే అశంపై సదస్సు

## సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం పిలుపు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సొవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో పెట్టుబడిదారీ విధానం భవిష్యత్ అనే అశంపై జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ కోరారు. మంగళవారం బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో వై.నేతాజీ మాట్లాడుతూ నవంబర్ 7న సాయంత్రం 4గం?లకు జరిగే సభలో సిపియం పొలిట్బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, శాసన మండలి మాజీ సభ్యులు కె.యస్.లక్ష్మణరావు, సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. 1917లో సోవియట్ విప్లవం జయప్రదమై సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమయిందన్నారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించడమే కాక, కార్మికవర్గానికి 8గం?ల పనిదినం అమలు చేసిందన్నారు. మహిళల హక్కులను కాపాడి0దన్నారు. అనంతరం ప్రపంచంలో చైనా, క్యూబా, వియత్నాం తదితర దేశాలలో కార్మిక వర్గ రాజ్యాలు నిర్మాణమయ్యాయి. నేడు చైనా అప్రతిహతంగా పురోగమిస్తుందన్నారు. మరోవైపు పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో కూరుకుపోతున్నదని ఈ నేపథ్యంలో జరిగే సదస్సులో వందలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ప్రపంచ పెట్టుబడిదారీ దేశాలకు నాయకత్వం వహిస్తున్న అమెరికాలో నేడు నిరుద్యోగం పెరగడమే కాక, ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. ఈ సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రపంచంలోని అన్ని దేశాలపై అక్రమంగా సుంకాలు విధిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎన్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను పంపిణీ చేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు. గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని, ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 71 (64 చెక్కులు 7 %ూాజ% లను) మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రూ.57,03,788/- (యాభై ఏడు లక్షల మూడు వేల ఏడు వందల యనభై ఎనిమిది) రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటి వరకు 431 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 4,37,35,275/-(నాలుగు కోట్ల ముప్పై ఏడు లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల డెబై ఐదు) రూపాయలను చెక్కుల రూపంలో శాసనసభ్యులు యరపతినేని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరస్వామి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, జమ్మిశెట్టి రామకృష్ణ(జెమిని),బీసీ సంఘం నాయకులు యడవల్లి ఏడుకొండలు,జనసేన నాయకులు కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాసీం సైదా తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పల్నాడు ఏ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల నూతన కమిటీ ఎన్నిక

**పిడుగురాళ్ల మేజర్:** పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్నాడు ఏ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఏ ఇమ్మానియేల్ రాజు, గౌరవాధ్యక్షులుగా కె డానియల్, ప్రధాన కార్యదర్శిగా ఎం మోహనకుమారి, కోశాధికారిగా కె జ్ఞాన రత్నం, మహిళా కార్యదర్శిగా ఎన్ ఎన్ ఎస్ ఎల్ కాత్యాయని ని ఎన్నుకోబడినారు. ఈ నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను ఏపీ,పి ఈ టి అండ్ ఎస్ ఎ పి ఇ అసోసియేషన్ పల్నాడు డిస్ట్రిక్ట్ అధ్యక్షులు బి ఐ స్వర్ణ రాజు నిర్వహించారు. ఏ జోన్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఈ నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.



## గుండ్లపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది

**నకరికల్లు మేజర్ న్యూస్:** నకరికల్లు మండలంలోని గుండ్లపల్లి మరియు బాలాజీ నగర్ తండా గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కే.దేవదాసు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆయన ఆయా గ్రామాల్లోనే వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు బిర్రు పొట్ట దశ మరియు గింజ పాలు పోసుకునే దశలో ఉన్నవి.ప్రస్తుతం వరిలో ఆకు చుట్టుపురుగు కనిపిస్తుంది. దీని నివారణకు గాను కాపర్ ఆక్సి క్లోరైడ్ ఎకరాకు 400 గ్రాములను లేదా క్లోరాంతర నీల్ ఫ్లోర్ 60 ఎం.ఎల్ లేదా ఇండాక్స్ కార్బు 150 ఎం.ఎల్ ను 200 నీటిలో కలిపి వరి పంటపై పిచికారి చేయాలని, అలాగే పాము పోడా లేదా మాగుడు తెగులు అధికంగా కనిపిస్తుంది. దీని నివారణకు గాను హెక్సాకోన్జోల్ ఎకరాకి 400 ఎం.ఎల్ లేదా ప్రొపికోన్జోల్ ఎకరాకి 200 ఎం.ఎల్ లను 200 నీటిలో కలిపి వరి పంటపై పిచికారి చేయాల రైతులకు తెలియపరిచారు, చిరు పొట్ట దశ మరియు గింజ పాలు పోసుకునే దశలో వర్షాలు వచ్చినప్పుడు లేదా మబ్బులు పట్టిన వాతావరణం లో వరి పంటలో మానుకాయ తెగులు వచ్చే అవకాశం ఉంది.దీని నివారణకు గాను ప్రొపికోన్జోల్ ఎకరాకు 200 %ఎశ్రీ% వాడాలని రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యు. ప్రియదర్శిని, సువిలా, బాలాజీ నగర్ తండా సర్పంచ్ ఆర్.మునిసింగ నాయక్, పి ఎ సి ఎస్ నకరికల్లు డైరెక్టర్ కరాలపాటి వలి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పత్తి ,మిరప పంటలలో యాజమాన్యం పద్ధతులు



**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** ప్రత్తి, మిరప పంటలలో రైతులు చేపట్టవలసిన యాజమాన్యం పద్ధతులును మండల వ్యవసాయ అధికారి, బి సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం పెదమక్కెన ,గర్నెపూడి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలు గ్రహించలేవు. అటువంటి పరిస్థితులలో మొక్కలు ఎండిపోవడం, వడలడం, ఎర్రబారటం జరుగుతుంది. దీని నివారణకు 2% యూరియా లేదా 2% పొటాషియం నైట్రేట్ లేదా 2% 19:19:19 ని 1% మెగ్నీషియం సల్ఫేట్ తో పాటుగా రెండు సార్లు 7 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలన్నారు. అంతరకృషి చేయాలని సూచించారు. ఆకు మచ్చ తెగులు వృద్ధి చెందకుండా ఉండడానికి ముందస్తు చర్యగా 3 గ్రా./లీ. మాంకోజెబ్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ (సి ఓ సి) పిచికారీ చేయాలనీ వివరించారు.గూడ, కాయ రాలడం ఎక్కువగా ఉంటె ప్లానోఫిక్స్ (4. 5% నాప్తలీన్ అసిటిక్ ఆసిడ్) 0.25 మి.లీ./లీ. మోతాదులో పిచికారీ చేయాలి. ఈ కార్యక్రమంలో పెదమక్కెన , గర్నెపూడి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై కుట్ర విఫలం..!

**-కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్**

**- ఎమ్మెల్యే జూలకంటి**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి జోగి రమేష్, గత ఐదేళ్ల పాటు జగన్ అండతోనో, భాగస్వామ్యంలోనో నకిలీ మద్యం తయారీ వ్యాపారం నడిపి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించాడని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా విమర్శించారు. ఆయన మాట్లాడుతూ., జోగి రమేష్ నకిలీ మద్యం తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో ఆటలు ఆడిన దారుణం మరవలేనిదని అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి పేర్కొంటూ., అలవాటైన అదే దందాతో ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కుట్ర చేయాలని ప్రయత్నించిన జోగి రమేష్ తన కుతంత్రంలో విఫలమయ్యాడని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని పారదర్శక ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు చోటు లేదని స్పష్టం చేశారు. జోగి రమేష్పై స్పష్టమైన సాక్ష్యాలతో విచారణ జరిగి, ఆయన అసలైన ముఖం బయటపడిందని జూలకంటి తెలిపారు. సీఎం చంద్రబాబు దగ్గర జోగి రమేష్ ఆటలు సాగలేదని, చివరికి చట్టం ముందు తలవంచి జైలు పాలైనట్లు ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడే కూటమి ప్రభుత్వం ఎటువంటి అక్రమ కార్యకలాపాలనూ సహించదని, భవిష్యత్తులో ఇలాంటి దందాలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు.

## సత్యసాయి విద్యా విహార్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



**మాచర్ల మేజర్ న్యూస్ :** సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ సత్య సాయి విద్యా విహార్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య పాల్గొని సైన్సు ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్లో భాగంగా చిన్నారి విద్యార్థులు గుడ్ ఫుడ్ బాడ్ ఫుడ్, గ్యాస్, లిక్విడ్, సాలిడ్, పేపరు, ప్లాస్టిక్, వుడ్, మెటల్ గురించి, వివరించారు. విద్యార్థులు పలు నమూనాలను తయారు చేసి వాటి గురించి వివరించి, ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య మాట్లాడుతూ, సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఎన్నో విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు కేలం ఆదినారాయణ, ఆవుల ఆంజనేయులు, సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ వై.రమాదేవి, అధ్యాపకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన భోజనం అందించాలి:

**కమిషనర్ పులి శ్రీనివాసులు**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో శుభ్రత, సేవా ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ ఆర్టీఓ ఆఫీస్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, భోజనం తీసుకుంటున్న వారితో మాట్లాడి ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పరిసరాల శుభ్రతను పరిశీలించి, శుభ్రతను కాపాడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించడంలో ఎటువంటి రాజీ ఉండకూడదన్నారు. అన్న క్యాంటీన్లు పేదల మరియు కార్మికులకు ఆహారాన్ని కేవలం రూ.5కే అందిస్తున్నాయన్నారు. ప్రతి క్యాంటీన్‌ను శుభ్రంగా ఉంచి, సమయానికి భోజనం అందించాన్నారు. అలాగే క్యాంటీన్ వద్ద మౌలిక వసతులను మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు.

## తాత్కాలిక మునిస్పల్ కార్యాలయ పనులు పూర్తిచేయండి: చైర్ పర్సన్ రాధిక

**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ తాత్కాలిక కార్యాలయ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ఆదేశించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ భవనంలోని పైఅంతస్తులో జరుగుతున్న పనులను మంగళవారం మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడుతో తో కలిసి ఆమె పరిశీలించారు. పనుల తీరును పరిశీలించిన పలు సూచనలు, సలహాలు అందించారు. పది రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తాత్కాలిక భవనంలోకి మారారు. కీలక అధికారులతో పాటు, మున్సిపల్ చైర్మన్, కమీషనర్, ప్రజారోగ్య శాఖ విభాగం మారాల్సి ఉంది. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, ఈ నెల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తాత్కాలిక కార్యాలయంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు.



# అభివృద్ధికి విరాళం అందజేత: మేయర్ రవీంద్ర



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతూ, ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించే కార్యక్రమాలకు సంస్థలు, వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ అభివృద్ధి, నూతన జిమ్ పరికరాల కొనుగోలుకు వెంకటేష్ కన్స్ట్రక్షన్స్ అధినేత పులివర్తి శేషగిరిరావు, ప్రధాన్ హాస్పిటల్స్ సంయుక్తంగా రూ.6లక్షలు విరాళం అందించారు. మంగళవారం మేయర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా కొరిటెపాడు వాకింగ్ ట్రాక్ ప్రెసిడెంట్ కన్నసాని బాజికి చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ముఖ్యమని, పులివర్తి శేషగిరిరావు, ప్రధాన్ హాస్పిటల్స్ సామాజిక బాధ్యతతో ముందుకు రావడం ప్రశంసనీయమని అన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఇప్పటికే వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయబడిందని, ఇతరప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు, ట్రాక్ సెక్రటరీ బెజవాడ శివరామకృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇమడాబత్తిని కోటేశ్వరరావు, అన్నం గంగాధర్, గల్లా గురుపాదం, రవీంద్ర, సత్యనారాయణ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి దాత విరాళం

**దుగ్గిరాల,, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి యార్లగడ్డ వెంకటేశ్వరరావు కుటుంబం లక్ష రూపాయల విరాళం ను అందజేశారు. ఆలయ అభివృద్ధికి. యార్లగడ్డ వెంకటేశ్వరరావు.కుటుంబం లక్ష రూపాయల విరాళమును ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. సునీల్ కుమార్‌కు అందజేశారు. ఈ మేరకు ఆలయ మర్యాదలతో వెంకటేశ్వరరావుని శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటంను తీర్థప్రసాదాలను అందజేశారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో మాచర్ల యువకుడి ప్రతిభ




**మాచర్ల మేజర్ న్యూస్ :** అండర్ 19 రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మాచర్ల పట్టణానికి చెందిన యువకుడు రాకేశ్ రణధీర్ యాదవ్ తన ప్రతిభను చాటుకున్నాడు. 79 కిలోల విభాగంలో మూడవ స్థానం సాధించి మాచర్లకు గౌరవాన్ని తీసుకువచ్చాడు. గత నెల 24, 25 తేదీల్లో మంగళగిరి నియోజకవర్గంలోని రేవేంద్రపాడు గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ఆయన ఈ విజయాన్ని సాధించాడు. రాకేశ్ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి కృషి, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకున్నాడని స్థానిక సీఐ వెంకటరమణ అభినందించారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో కృషి చేస్తే సమాజంలో గౌరవ స్థానం సంపాదించగలరని ఆయన అన్నారు. పట్టణ ప్రజలు రాకేశ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, సమీర్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో మరోసారి ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలవటం పట్ల ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది ఈ సంఘటనలు తరచు పునరావృతం కాకుండా అధికారులు సగం చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో కోరింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి కనీస సదుపాయాలు లేక సరైన ఆహారం అందించక ఇబ్బందులు పాలవుతున్నారని గతంలో కూడ విట్, ఎస్ఆర్ఎంలో ఆహార నాణ్యత సరిగా లేదని విద్యార్థులు ఆందోళన చేశారని వారు గుర్తు చేశారు అయినప్పటికీ యాజమాన్యాలు ఈ విషయంలో తమ లోపాల్ని సరిచేసుకోకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రైవేటు విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు అందేట్లు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, సమీర్ ప్రకటనలో కోరారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం

**దివ్యాంగులకు ఉచిత త్రీ వీలర్ మోటార్ సైకిళ్లు**

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి వర్గ ప్రజల అభ్యున్నతే సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. దివ్యాంగులు స్వయం ఆధారంగా జీవించేందుకు, తమ వృత్తులు కొనసాగించేందుకు ఉచితంగా త్రీ వీలర్ మోటార్ సైకిళ్లు అందజేయాలని సీఎం ప్రకటించడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా వేలాది దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపబడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే దృష్టితో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందడుగు వేస్తోందని జూలకంటి అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాలు దివ్యాంగుల జీవన ప్రమాణాలను పెంపొందించడమే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని కూడా కాపాడుతున్నాయని తెలిపారు.

# వినుకొండ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- వరద బాధితులకు సేవలు అందించిన అధికారులకు అభినందనలు
- ప్రతి ఇంటిపై సోలార్ పెట్టించాలి
- ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించాలి
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలకు అధికారులు, ఉద్యోగులు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో నష్టం జరిగిందని, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు సమర్ధవంతంగా పనిచేసే వరద ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించి తగిన సేవలు అందించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పంటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి యాప్ లో అప్లోడ్ చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందన్నారు. వర్షం ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు వరగటం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద షార్ట్ సర్క్యూట్, విద్యుత్ పోల్స్ విరిగిపోవడం లాంటి సంఘటనలు జరిగి ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పరిష్కరించాలని కొనియాడారు. రెవిన్యూ, మున్సిపాలిటీ,ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖ, ఆర్టీసీ వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది స్పందించి తుఫాన్ సమయంలో ప్రజలకు మంచి సేవలు అందించారని అన్నారు. గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య మెరుగు చర్యలు తీసుకోవాలని చీఫ్ విప్ చీఫ్ జీవి ఆదేశించారు. మూగజీవాలకు వ్యాధులు రాకుండా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, వైద్య అధికారులు సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు కూటమి ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇస్తుందని వరులు అవగాహన పెంపొందించి ఉచిత కరెంటు మీటర్లు ఏర్పాటు చేయాలన్నారు. నివేషణ స్థలాలకు దరఖాస్తులు చేసిన వారికి రెవిన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయాలని, నివేషణ స్థలం లేని వారిని గుర్తించి ప్రతి ఒక్కరితో ఇంటి స్థలం దరఖాస్తులు పెట్టించాలని, స్థలం ఉన్న వాళ్లకు పట్టాలు ఇచ్చి హౌసింగ్ కి దరఖాస్తు పెట్టించాలని కోరారు. నియోజకవర్గంలో పట్టాదారు పాస్ పుస్తకాలకు దరఖాస్తులు 6000 పెండింగ్లో ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్లను ఆదేశించారు. సూర్య ఘర్ పథకం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని, సూర్య ఘర్ పేదలకు ఆదాయ వనరు అని తెలిపారు. అధికారులు ప్రజల్లో అవగాహన పెంపొందించి ప్రతి ఇంటికి సోలార్ సిస్టమ్స్ ను పెట్టించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఉద్యాన పంట సాగును ప్రోత్సహించాలని, 17వేల ఎకరాల హార్టికల్చర్ పండ్లను వేసేందుకు రైతులను సిద్ధం చేసిన అధికారులను ఆయన అభినందించారు. అనంతరం మొంథా తుఫాను బాధ్యతలకు మెరుగైన సేవలందించిన ఉత్తమ అధికారులను ఆయన సన్మానించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం

## మున్సిపల్ కమిషనర్ ఆనంద్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ ను నిర్మూలిద్దామని మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ అన్నారు మంగళవారం పట్టణంలోని ప్లాస్టిక్ విక్రయాల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆయన కోరారు. కొంతమంది షాప్ ల యజమానులు వ్యర్థాలను సైతం రోడ్ల పైన బహిరంగంగానే పడవేస్తున్నారని... అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని, జరిమానా కూడా విధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ ఇన్స్పెక్టర్ విజయ సారథి, సానిటరీ సిబ్బంది, సానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.



# విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**సత్తెనపల్లి , మేజర్ న్యూస్:** విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో జరిగింది. మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాన్ని , వైద్య విద్యను పేద వర్గాలకు దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు పొందుతుందన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న సంతకాల సేకరణలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మునిసిపల్ నాయకులు సాంబశివరావు, నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం జనరల్ సెక్రెటరీ షేక్ మాబు , రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ భవనం రవీంద్రారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అచ్యుత శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిర్సా మండా జయంతి వేడుకలు

**దుగ్గిరాల మేజర్ న్యూస్:** భూమి కోసం, భుక్తి కోసం అలుపెరగని పోరాడిన మన్యం వీరుడు బిర్సా మండా 151 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్లకే అమరుడైన మన్యం వీరుడు అలుపెరుగనీ. పోరాటం చేశారని, బ్రిటిష్ ప్రభుత్వంపై తిరగబడేటట్లు విప్లవ శంఖం పూరించిన మన్యం వీరుడని పలువురు కొనియాడారు .ప్రభుత్వ ఆదేశాలు మేరకు 15 1 జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ. పఖ్వారా లో భాగంగా బిర్సామండా కు నివాళులర్పిం.చారు ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల హెచ్ఎం .ఎస్. శోభా దేవి ఈ శివపార్వతి ,సంధ్యారాణి ,ఉమారాణి ,గీతా, లక్ష్మీ, సురేష్ ,లక్ష్మీకుమారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిపై కేసు నమోదు అయితే ఉద్యోగం రాదు






**సత్తెనపల్లి , మేజర్ న్యూస్:** విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలను లోను కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఒకసారి కేసు అయితే భవిష్యత్‌లో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదనే విషయం గుర్తుంచుకోవాలని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో నాగార్జున కాలనీలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ క్యాంపస్ నందు " యువత మత్తు పదార్థాల వాడకం, మహిళల రక్షణ పై జరిగినా అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...తల్లిదండ్రులు ఒక ఆశతో పిల్లల్ని చదిస్తుంటారని, వాళ్ల ఆశను నిలబెట్టే బాధ్యత విద్యార్థుల మీద ఉందన్నారు. ఇప్పుడంతా సెల్ ఫోన్స్ చూడడంలోనే గడిపేస్తున్నారని దాని వల్ల ఆయుష్షు తగ్గి కనుచూపు మందగిస్తుందనే విషయం తెలుసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు ,డ్రగ్స్ మొదలగు వాటికీ దూరంగా ఉండాలన్నారు.ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ,మిమ్మల్ని కన్న తల్లిదండ్రులకు మీకు పాఠాలు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. విద్యార్థినీలు కూడా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలతో పాటు మనోధైర్యంతో ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐతో పాటు పట్టణ ఎస్ఐ, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ కే విశ్వనాథ్,కానిస్టేబుల్స్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో ఈనెల 7వ తేదీన జరిగే సోయెట్ విప్లవ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు కరపత్రాన్ని ఆవిష్కరించారు. విజ్ఞాన మందిరంలో జరిగే సభను ఆవిష్కరించిన జెట్టి బాలరాజు మాట్లాడుతూ సోవిట్ యూనియన్ లో 1917 నవంబర్ ఏడో తేదీన జరిగిన విప్లవోద్యమం పర్యవసానంగా ప్రపంచంలో మొట్టమొదటి శ్రామిక వర్గ రాజ్యం అధికారంలోకి వచ్చిందని అన్నారు .కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పనిదిన0 ,ప్రజలకు ఉచిత విద్య ,వైద్యం ,గృహ వసతి ,వృద్ధాప్యంలో ప్రజలకు భరోసా, రైతాంగానికి శ్రమకు తగ్గ ఫలితం, సాంస్కృతిక రంగం లో వివిధ నైపుణ్యాలు గల రంగాలలో అభివృద్ధికి తోడ్పాటు ,తదితరవి విప్లవ ఫలితంగా ప్రజలకు అందాయని తెలిపారు. మహిళలకు సమాన హక్కు లభించిందని మైనార్టీలకు జాతులు పట్ల వివక్షత రూపుమాపి దేశ ప్రజలందరినీ సమానంగా చూడాలని నవంబర్ 7న జరిగే పెట్టుబడిదారీ విధానం ,భవిష్యత్తు సభను జయప్రదం చేయాలని బాలరాజు కోరారు .ఈ కార్యక్రమంలో ఎన్. వెంకటేశ్వరరావు, కె. బాలస్వామి ,ఎన్ .ఉదయరాజు, బి. కనకాంబరం, కె.అర్జున్, మల్లేశ్వరరావు, ఎన్.నరసింహారావు, బి. సాంబశివరావు, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలు జవాబుదారీతనంతో పనిచేయాలి

## ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గైర్హాజరుపై అసంతృప్తి



**రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గుంటూరు జిల్లాలో రాష్ట్ర శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ, కూన రవి కుమార్ అధ్యక్షతన మంగళవారం పర్యటించింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్, రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్, ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్, ఏపీ ఎయిర్పోర్ట్స్ అభివృద్ధి కార్పొరేషన్ కార్యకలాపాలపై కమిటీ సమీక్షించింది. కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు పొందుతున్న ప్రతి సంస్థ విధిగా గణాంకాలు, ఆడిట్, విత్తం వివరాలు పక్కాగా ఉండాలన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలోగా తనిఖీలు పూర్తి కావాలని స్పష్టం చేశారు. శాసన సభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల పని సామర్థ్యం, జవాబుదారీతనాన్ని పరిశీలిస్తుందని చెప్పారు. సంస్థలు మంచి పనితీరుతో పనిచేయడం వలన ఆదాయం పెరుగుటకు అవకాశం ఉందని తెలిపారు. ప్రతి సంస్థ వార్షిక కార్యకలాపాలు, వార్షిక ఆదాయం, వ్యయంపై విధిగా నివేదికలు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సంస్థ కార్యకలాపాలను క్షుణ్ణంగా విచారణ చేశారు. ఆడిట్ అభ్యంతరాలను సైతం సంస్థలు సమర్పించాలని ఆయన చెప్పారు. సంస్థలు నిర్దేశిత కాలంలో సమర్పించక పోవడానికి అంతర్యాలను ఆరా తీసారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ 182 సంస్థల కార్యకలాపాలను విచారణ చేయనుందని, ఇప్పటి వరకు 30 సంస్థలను పరిశీలించామని తెలిపారు. ఎపి అటవీ అభివృద్ధి సంస్థ గత 8 సంవత్సరాలుగా గణాంకాలు నిబంధనల మేరకు సమర్పించక పోవడం పట్ల ప్రశ్నించారు. రాష్ట్ర వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు వార్షిక నివేదికలు సమర్పించక పోవడం పట్ల ప్రశ్నించారు. ఆడిట్ అభ్యంతరాలను సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఆడిట్ అభ్యంతరాలకు బాధ్యులైన ఉద్యోగులపై చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. రాష్ట్రంలో అటవీ అభివృద్ధి సంస్థను మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. అటవీ శాఖ ఎకో టూరిజం ప్రాజెక్టులను పిపిపి పద్ధతిలో నిర్వహణకు సంబంధించిన అవకాశాలను పరిశీలించాలన్నారు. ఎపి ఎయిర్ పోర్టుల అభివృద్ధి సంస్థ ఆరు సంవత్సరాలుగా ఆడిట్ చేయకపోవడాన్ని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికి నివేదికలు తాజా పరచాలని ఆదేశించారు.

**ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గైర్హాజరుపై అసంతృప్తి... సమీక్షను నిర్వహించకుండానే వెళ్ళిపోయినా**

ఎపి అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్.ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే మార్చి మాసంతానికి గణాంకాలు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా మాట్లాడుతూ సంస్థ చేపట్టిన అంశాలను వివరించారు. 293 పనులను రూ.14,820 కోట్లతో చేస్తుందని, ఇప్పటి వరకు రూ.3947 కోట్ల విలువ గల పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఎపి ఎయిర్ పోర్టుల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ రెండు, మూడు వారాల్లో గణాంకాలు అప్ డేట్ చేస్తామన్నారు. బోర్డు మీటింగ్ సైతం ఈ నెల 27న జరుపనున్నామని తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది జూన్ నాటికి ప్రారంభించుటకు, కర్నూలు ఎయిర్ పోర్ట్ కు మరిన్ని ఎక్కువ విమాన రాకపోకలు పెంచుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో అదనంగా తొమ్మిది ఎయిర్ పోర్ట్ లు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, గిడ్డి సత్యనారాయణ, కుమార్ రాజా వర్లా, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, బుద్దిరెడ్డి రామగోపాల రెడ్డి, కాంట్రాక్టర్ ఇషాక్ భాషా, గౌతు శిరీష ఐతబతుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, కమిటీ సహాయ కార్యదర్శి యు.నాగమునయ్య, ప్రిన్సిపాల్ ఆడిట్ అండ్ అకౌంట్స్ జనరల్ కార్యాలయ సీనియర్ ఆడిట్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గురజాల పాత పాటమ్మ దేవాలయంలో అన్నదానం



**గురజాల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల శ్రీ పాత పాటమ్మ దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు వృద్ధులకు స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ వారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గురజాల పట్టణానికి చెందినటువంటి కొప్పు రావూరి సతీష్ సుప్రియ కార్తీక మాసం సందర్భంగా అన్నదానానికి సహాయ సహకారాలు అందించారు, అదే విధంగా స్మైల్ ఫౌండేషన్ కు నయన్ బాబా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగ గురజాల స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని అలానే స్మైల్ ఫౌండేషన్ గురజాలలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, స్మైల్ ఫౌండేషన్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బండి రవి, నెంబర్ గుండా సైదారావు పాల్గొన్నారు.

# మోటార్ వాహనాలకు దివ్యాంగుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

## దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గా భాయి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనాలు (మూడు చక్రల మోటార్ వాహనాలు) మంజూరుకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి దుర్గా భాయి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల స్వతంత్ర చలనశీలత, ఆత్మ నిర్భరత, సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించుటకు అర్హులైన లోకో మోటార్ దివ్యాంగులకు శత శాతం సబ్సీడీతో రెట్రోఫిట్టిడ్ మోటరైజ్డ్ వాహనాల మంజూరు పథకం కింద ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోందన్నారు. ఈ పథకం క్రింద ఈ నెల 25వ తేదీ నాటికి 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. ఒకటి లేదా రెండు కింద భాగాలు (లోయర్ లింబ్స్) ప్రభావితమై 70% లేదా అంతకంటే ఎక్కువ లోకో మోటార్ వికలాంగత ఉండాలి. వార్షిక కుటుంబ ఆదాయం రూ.3 లక్షలు కంటే ఎక్కువ ఉండకూడదు. అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారై ఉండాలి. వాహనం నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థల ద్వారా ఇంతకుముందు ఏ మోటరైజ్డ్ వాహనాన్ని పొంది ఉండరాదు లేదా తన పేరుపై వాహనం ఉండకూడదు. ఈ ప్రయోజనం జీవితంలో ఒక్కసారి మాత్రమే పొందగలరని వివరించారు. ఆన్లైన్ దరఖాస్తులను నవంబరు 25 లోగా సమర్పించాలని, అదనపు వివరాలకు వెబ్ సైట్ లో చూడవచ్చని ఆమె చెప్పారు.

# ఈ నెల 9న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర ఐకానోక్లాస్ట్ పుస్తక సమీక్ష సభ

## – మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఈనెల 9వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమగ్ర జీవిత చరిత్ర ఐకానోక్లాస్ట్ పుస్తక సమీక్ష సభ జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం బ్రాడీపేట లోని యూటీఎఫ్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తుల విల్సన్ ఆధ్వర్యంలో భారత్ బచావో రాష్ట్ర నాయకులు కోలా నవ జ్యోతి అధ్యక్షతన ఐకానోక్లాస్ట్ పుస్తక సమీక్ష సభ ఆహ్వాన పత్రాలను మిగతా ప్రముఖులతో కలిసి కె.ఎస్.లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమగ్ర జీవిత చరిత్ర ఐకానో క్లాస్ట్ పుస్తకాన్ని యుటిఎఫ్ హాలులో ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగ అధ్యక్షులు ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు సమీక్ష చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా మాజీ ఎమ్మెల్సీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలుగు రచనల అనువాదకుడు జూపూడి ప్రభాకర రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, అంబేద్కరిస్ట్ ఎస్.ప్రకాష్ వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, డాక్టర్ మూకిరి సుధ పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్క్సిస్టు మేధావి రమేష్ పట్నాయక్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు పెనుగొండ లక్ష్మీనారాయణ పాపినేని శివశంకర్, కవి బి.విల్సన్ లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం రైతుల పురోగతికి నాంది

## జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ : కే అమల కుమారి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో రైతు సాధికార సంస్థ (ఆర్ వై ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం నేషనల్ మిషన్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమంలో భాగంగా, కొత్తగా ఎంపికైన గ్రామాలకు చెందిన టి ఐ సి ఆర్ పి లకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం కొనసాగుతోంది. ఈ శిక్షణలో రెండవ రోజు కార్యక్రమం నరసరావుపేటలోని బృందావనం సమావేశ మందిరంలో నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర కార్యాలయం నుండి జిల్లా యాంకర్ మధు మోహన్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం విధానాలు పాటించడం వలన భూమి సారవంతమవుతుంది, సూక్ష్మజీవుల అభివృద్ధి జరుగుతుంది, తద్వారా పంటలు చీడపీడలను తట్టుకునే శక్తిని పొందుతాయి. రసాయన వ్యవసాయం చేస్తున్న భూముల్లో కార్బన్ శాతం 0.2 నుండి 0.5 మధ్య మాత్రమే ఉండటం వల్ల పంటల దిగుబడి తగ్గి, రైతుల పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా ఈ పరిస్థితులు మారుతాయి అని పేర్కొన్నారు పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు తమ అవసరాలకు తగిన ఎరువులు (ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం) మరియు క్రిమిసంహారక ద్రావణాలు (నిమాస్త్రం, దశపరిని కషాయం, ఆజ్ఞాస్త్రం) స్వయంగా తయారు చేసుకొని ఖర్చులను తగ్గించుకోవచ్చు అని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజ్, జిల్లా ఎన్ఎఫ్ఏలు సైదయ్య, సౌజన్య, నందకుమార్, మేరీ, అప్పలరాజు, మాస్టర్ ట్రైనర్స్ బృందం పాల్గొన్నారు.

# జేఎన్టియూ ను సందర్శించిన కలెక్టర్



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** స్థానిక జేఎన్టియూ కాకాని క్యాంపస్ ను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు లు సందర్శించారు. క్యాంపస్ లో పలు అభివృద్ధి పనులపై పురోగతి ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మాచర్లలో సీఐ, విద్యార్థుల ప్రతిజ్ఞ



**మాచర్ల మేజర్ న్యూస్ :** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణంలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటరమణ విద్యార్థులతో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు పునరంకితం అవుతామని తెలిపారు. తరువాత విద్యార్థులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి ఐక్యత, ఏకత్వం సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈమని గ్రామంలో ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో ఆత్మ నిర్భర్ భారత సంకల్ప అభియాన్ యాత్రను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కటారి వాసుదేవ నాయుడు చుండూరు ఉమా మహేశ్వర రావు, టి.శ్రీధర్, ఎన్.సత్యనారాయణ, కె. మోహన్ రావు, పి.శ్రీనివాసరావు, కె.కృష్ణ తదితరులు ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా దేశీలో పాల్గొన్నారు.

# కేంద్ర ఎం.ఎస్.పి పోస్టర్ ఆవిష్కరణ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం తమ కార్యాలయంలో ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం ప్రకటించిన కనీస మద్దతు ధర ఎం ఎస్ పి వివరాలతో కూడిన అధికారిక పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం పట్ల కేంద్రం చూపుతున్న నిబద్ధతను ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నరసరావుపేట మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రాణి, రామారావు, పలువురు స్థానిక రైతు నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. 2025-26 సీజన్‌లో ప్రతి క్వింటాల్‌కు రూ. 8,110 కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతులకు భారీ ఊరట లభిస్తుంది. ఇది గత సీజన్‌తో పోలిస్తే సగటున 12-15% పెంపు, ముఖ్యంగా నైజర్‌సీడ్‌లో రూ. 820, రాగి రూ. 596, పత్తి రూ. 589 వంటి గణనీయమైన పెంపులు ఉన్నాయి. ఈ ఎం ఎస్ పి ద్వారా రైతుల ఉత్పాదన ఖర్చుపై 50-63% వరకు లాభం ఆశించవచ్చు బజ్రాలో 63%, మొక్కజొన్నలో 59%, తూర్ డాల్‌లో 59% లాభ మార్జిన్ ఉంటుంది" అని ఆయన తెలిపారు. ప్రతి సీజన్‌లోనూ ఖరీఫ్, రబీ పంటలకు ఎంఎస్ పి ప్రకటించడం వల్ల రైతులు మార్కెట్ ధరల పతనం నుంచి రక్షణ పొందుతారు. ఈసారి నూనె గింజలు, పప్పు ధాన్యాలు, పోషక తృణధాన్యాల సాగును ప్రోత్సహించేలా ధరలు నిర్ణయించారు. నరసరావుపేట నియోజకవర్గంలోని వేలాది మంది రైతులు ఈ ప్రయోజనం పొందనున్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా రూ. 6,000, ఇప్పుడు ఏం ఎస్ పి పెంపుతో కలిపి రైతు కుటుంబాల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. కేంద్రం ఈ దిశలో చేపట్టిన సంస్కరణలకు రైతుల తరపున కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రైతులకు ఎం ఎస్ పి సంబంధిత పత్రాలు పంపిణీ చేశారు. స్థానికంగా రైతు సమస్యలు పరిష్కరించేందుకు త్వరలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎం ఎస్ పి ప్రకటన ద్వారా దేశవ్యాప్తంగా 14 ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచడం రైతు సంక్షేమంలో మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# టి. జె.పి.ఎస్.లో విద్యార్థులకు ఆగమన కార్యక్రమం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** స్థానిక టి. జె.పి.ఎస్. కళాశాల (స్వయంప్రతిపత్తి) లో పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.అనితాదేవి అధ్యక్షతన, పి.జి. మొదటి సంవత్సర విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ 'దీక్షారంభ్' అనే పేరుతో సోమవారం ఆగమన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ డి.సరోజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రిన్సిపాల్ అనితాదేవి మాట్లాడుతూ.. కళాశాలలో చేరిన మొదటి రోజు నుండే ప్రతి విద్యార్థి 'నేను బాగా చదువుకొని, దేశం గర్వించేలా ఉన్నంతం గా జీవితంలో స్థిరపడాలి' అనే దీక్షను ప్రారంభించి, దానిని ప్రతి నిత్యం ఆచరించాలని హితవు పలికారు. కార్యక్రమ ముఖ్య అతిథి డాక్టర్ సరోజ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఎటువంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా, అందరితో స్నేహంగా ఉంటూ, అచంచలమైన ఆత్మ విశ్వాసంతో జీవితంలో ముందుకు సాగిపోవాలని కాంక్షించారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వం మరియు మానసిక స్థితిని గురించి తామే తెలుసుకొనుటలో దోహదపడే స్వీయ అంచనా ప్రశ్నావళి పరీక్షలు నిర్వహించి, వారియొక్క సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం, ప్రతి విద్యార్థితో **'దీక్షారంభ్ ప్రతిజ్ఞను'** చేయించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కామేశ్వర శాస్త్రి, అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితలకు అందజేత : పట్టణ సీఐ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పోలీసులు 2024, 2025 సంవత్సరం లో పోగొట్టుకొనియున్న బాదితుల సెల్ ఫోన్ లను కనుగొని బాధితులకు పట్టణ పోలీస్ స్టేషన్ నందు మొత్తం 10 సెల్ ఫోన్ లను వారికీ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బాధితులు పల్నాడు జిల్లా ఎస్పీకి పిడుగురాళ్ల సి.ఐ వెంకట్రావు కు ఆనందం వ్యక్తపరచి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జమీమా రోడ్రిగ్స్ కు మా-ఎపి అభినందనలు




**తెనాలి, మేజర్ న్యూస్ :** భారత దేశం ప్రపంచ కప్ సాధించడంలో కీలకపాత్ర పోషించిన అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారిణి జమీమా రోడ్రిగ్స్ కు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ అభినందనలను ఈమెయిల్ ద్వారా తెలియజేసినట్లుగా సంస్థ వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. స్థానిక మా - ఏపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విజయం భారతదేశ మహిళలందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఏసుక్రీస్తు తనను విజయం వైపుకు అడుగులు వేయించారని జమీమా రోడ్రిగ్స్ ప్రకటించడాన్ని గొప్ప సాక్ష్యంగా ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని ఆయన చెప్పారు. ఆమె విశ్వాసం, పట్టుదల భారత దేశానికి వరల్డ్ కప్ తెప్పించాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ఏడు పర్యాయాలు ఆస్ట్రేలియా పై మహిళా టీమ్ ఓడిపోగా ఈపర్యాయం భారత దేశ కీర్తి కిరీటాలను ఎవరెస్ట్ శిఖరంపై ఎక్కించిన జమీమా రోడ్రిగ్స్ భారతరత్నమని దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జమీమా రోడ్రిగ్స్ దేశం కోసం పునరంకితం కావాలని మా-ఏపి ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో నటులు మిలటరీ ప్రసాద్, రచయిత షేక్ అబ్దుల్ హకీం జానీ, పినపాటి సురేష్ బాబు, కారుమూరు శివ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను ప్రారంభించాలి - కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** నగరంలోని పూడిక తీసిన ప్రాంతాల్లో వెంటనే డ్రైన్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ బాలాజీ నగర్, కృష్ణబాబు నగర్, లక్ష్మీపురం ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను, రోడ్ల ఆక్రమణలను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలిచిపోకుండా పూడికతీసిన మేజర్ డ్రైన్ల ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని డ్రైన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. లక్ష్మీపురం మెయిన్ రోడ్లో డ్రైన్ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులు పరిశీలించి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎమినిటి కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు సమయానికి పూర్తి అయ్యేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పర్యటనలో డిఈఈ రమేష్, ఎస్ఎస్ ఐజాక్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దుర్గి మండలంలో రైతు మిత్ర గ్రూపులకు కిసాన్ డ్రోన్ స్ప్రేయర్‌ల పరిశీలన కార్యక్రమం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ముటుకూరు మరియు ఓబులేసునిపల్లె గ్రామాల్లో కిసాన్ డ్రోన్ స్ప్రేయర్ జాయింట్ ఇన్స్పెక్షన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి గారు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అమరలింగేశ్వరరావు గారు, డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయ రైతు మిత్ర గ్రూప్ ముటుకూరు మరియు శ్రీ యోధ రైతు మిత్ర గ్రూప్ ఓబులేసునిపల్లె లకు కిసాన్ డ్రోన్ స్ప్రేయర్‌లను పరిశీలించారు.మొత్తం డ్రోన్ ధర రూ.9,80,000, అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.7,80,000, గ్రూప్ వాటా రూ.2,00,000గా నిర్ణయించబడింది. ఈ పథకం ద్వారా రైతులకు 80% సబ్సిడీతో డ్రోన్లు అందించబడుతున్నాయి.ఈ డ్రోన్ 10 లీటర్ల కెపాసిటీ కలిగి ఉండి, ఒక ఎకరానికి కేవలం 6 నిమిషాల్లో స్ప్రేయింగ్ చేయగలదు. దీని ఫ్లో రేట్ 0.8 నుండి 3 లీటర్ల వరకు నిమిషానికి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సాంకేతికతతో కూలీల సమస్యను అధిగమించి, రైతులు సమయం మరియు వ్యయాన్ని గణనీయంగా ఆదా చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి వివరించారు.ఈ కార్యక్రమంలో రెండు రైతు మిత్ర గ్రూపుల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బిడ్డల ఎదుగుదల క్రమాన్ని నిరంతరం పర్యవేక్షించాలి - డాక్టర్ రమాదేవి




**తెనాలి, మేజర్ న్యూస్ :** బిడ్డల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని తద్వారా వ్యాధుల నుండి కాపాడుకోవాలని గంగానమ్మపేట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి పేర్కొన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆశాడే కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించి పలు సూచన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ బిడ్డల ఎదుగుదల, నిమోనియా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోకపోవడం వలన వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఏదైనా ఆహారం తీసుకోవడానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులను పరిశుభ్రపరచుకోవాలని అన్నారు. అపరిశుభ్ర చేతుల వలన నోటి ద్వారా వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు మన శరీరంలోనికి ప్రవేశించి వాంతులు, విరోచనాలు డీసెంట్రీ, డయేరియా, కలరా, టైఫాయిడ్, వంటి వ్యాధులు రావడానికి కారణమవుతున్నాయని అన్నారు. ఆశా కార్యకర్తలు ఈ ఆశ యాప్ ను ప్రతినిత్యం చేయాలని సూచించారు. ఆశా కార్యకర్తలు గర్భిణీ నిర్ధారణ కిట్ లను దగ్గర అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి వినియోగించాలని కోరారు. అనంతరం చేతులు శుభ్ర పరచుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో లెప్రసీ డిపిఎమ్ఓ జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆరోగ్య పర్యవేక్షకులు దాసరి శివ, నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ షేక్ నవీద్, షేక్ రషీద్, వార్డు హెల్త్ సెక్రెటరీలు ఆరే సౌజన్య, పిల్లి దీనకుమారి, జవ్వాజి లక్ష్మీ తులసి, దేబోరా, ఆశాకార్యకర్తలు ఝాన్సీ, డీఈవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పైరులో పురుగు నివారణ పై దృష్టి సారించాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ, గొర్లవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం సోమవారం జరిగింది. మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ మాట్లాడుతూ...ప్రత్తి పంటల్లో రసం పిలిచే పురుగులను గమనించడం జరిగింది. వాటి నివారణకు వేపనూనె 5ఎం.ఎల్ ఒక లీటరు నీటిలో కలుపుకుని పిచికారి చేయాలని అలాగే పురుగు మందులైనటువంటి డైఫెంతియురాన్ 1.25 ఎం.ఎల్ ప్రొఫెనోఫిస్ 2 ఎం.ఎల్ అసేటామీప్రిడ్ 0.2 ఎం.ఎల్ ఒక లీటరు నీటిలో కలుపుకుని పిచికారి చేయాలని తెలియజేయడం జరిగింది. గులాబి పురుగు నివారణకు ప్రతి ఎకరాకు 5 ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేసి, వారానికి ఒకసారి పరిశీలించాలి. పురుగు సంఖ్య పెరుగుతున్నట్లయితే తక్షణం నియంత్రణ చర్యలు చేపట్టాలని క్రింద సూచించిన రసాయన పురుగు మందులు వాడాలి అని వివరించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ షరీఫా, అమూల్య, పంచాయతీ సెక్రటరీ, గ్రామాల రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.


# స్వదేశీ వస్తువులను ఆదరించండి

## బిజెపి నాయకులు తంగా లక్ష్మణరావు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఎన్నికలు, ఆత్మ నిర్మల్ భారత్, స్వదేశీ వస్తువుల వినియోగంపై మంగళవారం సమావేశం నిర్వహించారు. గుంటూరు తూర్పు తొమ్మిదవ బిజెపి మండల అధ్యక్షులు తంగా లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఇంటింటా స్వదేశీ వస్తువులు తదితర అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి మైనారిటీ నాయకులు షేక్ రఫీ గ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కత్తి మేరీ సరోజిని, జిల్లా ఈసీ నెంబర్ రామచంద్ర రావు, దుర్గాప్రసాద్, షేక్ సాంబశివరావు, మండల జీఎస్ కిషోర్, మండల సెక్రెటరీ షేక్ అబ్దుల్ రషీద్, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్. వినయ్ కుమార్, రాజా, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికల్లో ఆర్.వి.ఆర్ మరియు జె.సి ప్రతిభ




**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** ఇటీవల తమ కళాశాలలో ప్రముఖ గ్లోబల్ ఐటీ సంస్థ పాల్‌టెక్ నిర్వహించిన ప్రాంగణ నియామకంలో 9 మంది విద్యార్థులు ఎంపికై, అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హోదాలో 6 లక్షల రూపాయల వార్షిక వేతన ప్యాకేజీ, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు 25,000/- రూపాయల స్టైపెండ్ కూడా కంపెనీ అందించడం ఆనందదాయకమని ఆర్.వి.ఆర్ మరియు జె.సి.ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె.మద్దినేని ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మంగళవారం నాడు కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో సేవలు అందిస్తున్న పాల్‌టెక్ లో విద్యార్థులకు అవకాశం రావడం కళాశాలకే గర్వకారణమని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన వేదిక అవుతుందని కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, సి.ఎస్.బి.ఎస్ విభాగం నుండి ఎస్.వి. ప్రశాంత్, డేటా సైన్స్ విభాగం నుండి కె. ప్రేమశ్రీ, కె.వి.నాగ వెంకట్, ఆర్.తేజ్ తనిష్క్ చౌదరి, సి.ఎస్.ఈ విభాగం నుండి అజయ్ కుమార్, శివ సాయి, డి. రాజేష్, కె. రామ్ శ్రవణ్, ఓ.సందీప్ కుమార్ మొత్తం 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, సాంకేతిక నైపుణ్యాలతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ఉద్యోగావకాశాల సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ మరియు ఆర్ అండ్ డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ అధికారులు సి.హెచ్. శ్రీనివాసరావు, డా. కె. సురేష్ బాబు, వివిధ విభాగాల ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# కల్తీ మద్యం డబ్బులతోనే విదేశాల్లో కంపెనీలు- టీడీపీ నాయకులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విచ్చలవిడిగా కల్తీ మద్యం ద్వారా దండుకున్న డబ్బులతోనే ఇతర దేశాలలో వైసిపి నాయకులు మద్యం కంపెనీలు పెట్టారని టీడీపీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్ తదితరులు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ కుదూస్ మాట్లాడుతూ కల్తీ మద్యం కేసులో ఒకరి తర్వాత ఒకరు వైసిపి నాయకులు అరెస్ట్ అవుతుండడంతో ఆ విషయం పెట్టేందుకు రాష్ట్రంలో జరిగిన కాశీబుగ్గ కర్నూలు బస్సు ప్రమాద ఘటనలను తెరమీదకు తెస్తున్నారని విమర్శించారు. తమ అరెస్టులను జీర్ణించుకోలేక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి జోగి రమేష్ వంటి వారు అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. కల్తీ మద్యం కేసులో ఐఏఎస్ అధికారుల సైతం ఇరికించిన ఘనత వైసీపీకి నాయకులకు చెందుతుందని, వారికి వ్యవస్థల మీద నమ్మకం లేదని మీడియాను సైతం రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జవాబుదారీతనంగా పరిపాల చేస్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విమర్శలలో వాస్తవం లేదని అన్నారు. రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ సభ్యులు జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ 11 కేసులలో 18 నెలలు జైలు జీవితం గడిపిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబుపై విమర్శలు



చేయటం శోచనీయమన్నారు. కల్తీ మద్యం కేసులో అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమని, ఇప్పటికైనా ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి వసంతం అశోక వర్ధన, టిడిపి నాయకులు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, మల్లవరపు విజయ్, మునిపల్లె ప్రసాద్, చాట్రగడ్డ ఆంజనేయులు,ముళ్ళపూడి వెంకట్, కటేవరం గిరి, కోళ్ళపూడి రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో మానసిక ఒత్తిడిని జయించాలి



**అంకిరెడ్డిపాలెం(గుంటూరు), మేజర్ న్యూస్ :** కృషి , పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే ఎంతటి కఠినమైన పరిస్థితుల్లో కూడా మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఎలా విజయం సాధించాలో మన భారత మహిళా క్రికెట్ జట్టు నిరూపించిందని .. ఈరోజు అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయురాలు చావలి సరోజిని పేర్కొన్నారు. ఫిజికల్ డైరెక్టర్ నాగిరెడ్డి మరియు అంకి రెడ్డిపాలెం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థినులు అంకిరెడ్డిపాలెం వీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు . అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రామచంద్ర రావు మాట్లాడుతూ ఉత్కంఠభరిత పోరులో టీమిండియా చూపించిన టీం వర్క్, ఆత్మ విశ్వాసంతో సాధించిన విజయం యావత్ యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. గతంలో ఎన్నోసార్లు విజయపుటంచుల దాకా వచ్చి ఓటమి పాలైనా ఆత్మ నిబ్బరంతో, అకుంఠిత దీక్షతో శ్రమించి చారిత్రాత్మక విజయం సాధించారని విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు సంజీవరెడ్డి ప్రశంసించారు. రిటైర్డ్ అధ్యాపకుడు వీర గంగాధర రెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయం మన మహిళా క్రికెటర్ల వీరత్వం, ధీరత్వం చాటి చెప్పిందని ప్రశంసలు కురిపించారు. ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని ఫిజికల్ డైరెక్టర్ నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంతి ప్రియ, ధర్మరాజు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేడు పట్టణంలో విద్యుత్ కోత

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా పట్టణంలోని వాహబ్ చౌక్, సాలిపేట, షరాఫ్ బజార్, మార్కెట్ ఏరియా బుర్రిపాలెం రోడ్డు, గాంధీ చౌక్, నందులపేట, చంద్రబాబు నాయుడు కాలనీ ప్రాంతాల్లో బుధవారం విద్యా కోత ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# రిపోర్టర్ శ్రీను కుటుంబానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పరామర్శ - ప్రగాఢ సానుభూతి వ్యక్తం



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని విష్ణుకుండి నగర్‌లో నివాసముంటున్న ఈటీవీ చానల్ రిపోర్టర్ శ్రీనివాసరావు గారి తండ్రి గారు ప్రమాదంలో మరణించడంతో, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన జీవి ఆంజనేయులు, కుటుంబ పెద్దను కోల్పోవడం ఒక పెద్ద విషాదం. ఇది భర్తీ చేయలేని లోటు. బాధను మాటల్లో వ్యక్తం చేయడం చాలా కష్టం. నేను, మా ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటాం. మీ కుటుంబం ధైర్యంగా ఉండాలి" అని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి కుటుంబ అభ్యున్నతి, అవసరాలపై సమాచారం తీసుకుని, అవసరమైన అన్ని సహాయాలు అందించేలా సంబంధితులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, విలేకరులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా వైసీపీ గ్రామ కమిటీ ఎంపికలు



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలం కొల్లిమర్ల, కె బి పాలెం, బి కె పాలెం, పాండ్రపాడు గ్రామాల్లో వైసీపీ గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ప్రత్తిపాడు వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి బలసాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నికయిన వారందరూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అండగా ఉంటామని, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ కొమ్మాలపాటి రవికుమార్, పిల్లి మేరీ, వల్లూరి సుధాకర్, గేరా పున్నారావు, మెరిగల రవి, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరగాయపాలెం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం



**వినుకొండ మేజర్ న్యూస్ :** పాడి పశువులు ఉన్న రైతులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వినుకొండ మండలం పశువైద్య అధికారి డాక్టర్ పి అమీర్ బాషా తెలిపారు.వినుకొండ మండలంలోని నరగాయపాలెం గ్రామంలో ఐటిసి బైఫ్ అధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. 34 గేదేలకు గర్భకోశ, చూడి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ పి అమీర్ బాషా మాట్లాడుతూ పాడి రైతులకు ఇటువంటి పశువైద్య శిబిరాలు ఆర్థికంగా తోడ్పాటునందిస్తాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా పాడి రైతులకు మినరల్ మిక్చర్స్, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శివ శంకర్,బైఫ్ పశువైద్య సిబ్బంది రాజశేఖర్, శ్రీను పాల్గొన్నారు.

# రేషన్ అక్రమ రవాణా పై జిల్లాలో కొనసాగుతున్న దాడులు..

## మంగళవారం సాయంత్రానికి రెండు కేసులు నమోదు..

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లా సివిల్ సప్లైస్ శాఖ అధికారులు జిల్లాలోని 18 మండలాలోనూ విస్తృతంగా రేషన్ షాప్ ల తనిఖీలు చేపట్టారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ దాడులు చేస్తున్నట్లుగా తెలిసింది. పలు పత్రికల్లో అక్రమంగా రేషన్ రవాణా, అడ్డగోలుగా రేషన్ బియ్యం అమ్మకాలు, కొనుగోళ్లపై వెలువడిన పలు కథనాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ సీరియస్ అయినట్లుగా తెలిసింది. వారి ఆగ్రహానికి గురికాకముందే మండల అధికారులు వెంటనే పలు కేసులు నమోదు చేయాల్సిందిగా జిల్లా అధికారి కే పద్మ కింది స్థాయి అధికారులను అప్రమత్తం చేసినట్లు సివిల్ సప్లై డీటీలు మంగళవారం విలేకరులతో తెలిపారు. మంగళవారం సాయంత్రానికి గుంటూరు నగరంలోని సంగడిగుంట లో ఉన్న 147 షాపులో 5 కుంట్ల 55 కేజీల బియ్యం తగ్గిందని అలాగే 120 పంచదార ప్యాకెట్లు తగ్గాయని గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఇన్చార్జిడిటీ వెంకట్రావు తెలిపారు. అలాగే 173 వ షాపులో 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 44 పంచదార ప్యాకెట్లు తగ్గినట్లుగా గుర్తించామని, జిల్లా సరఫరాల శాఖ అధికారిణి పద్మ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు సి ఎస్ డి టి భాస్కర్ విలేకరులతో తెలిపారు. ఈ దాడులు ఇంకా కొనసాగుతున్నాయని రేపటికి మరిన్ని కేసు నమోదు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116